నత్తనడకన అండర్ గ్రౌండు డ్రైనేజీ పనులు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రేనేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆరోపించారు. వేంపల్లెలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం వేంపల్లెలో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారన్నారు. ఇందుకు రూ.92కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయన్నారు. ఈ నిధుల ద్వారా 80కిలోమీటర్ల పనులు చేపట్టాల్సి ఉండగా, కేవలం 20 కిలో మీటర్ల మేర మాత్రమే పూర్తిచేశారన్నారు. రాజీవ్‌నగర్‌కాలనీ, మదీనా పురం, చింతలమడుగ పల్లె తదితర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్యయ్యా యన్నారు. ఇంకా 60కిలోమీటర్ల నిర్మాణం పూర్తికావాల్సి ఉందన్నారు. పూర్తన ప్రాంతాలలో సరైన నిర్మాణం చేపట్టలేదన్నారు. అనేక ప్రదేశాలల్లో ఎగుడుదిగుడుగా ఉన్నందున ఆయా ప్రాంత ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఇక వర్షం వచ్చిన వేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు. దీని వల్ల వాహన చోదకులు, పాదచారులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తిచేయడంతో పాటు పటిష్టమైన నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, బాలం సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, అమర్‌నాథరెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

నెలాఖరుకు టార్గెట్‌ను పూర్తిచేయండి

విశాలాంధ్ర-కడప: నెలాఖరుకు జగనన్నతోడు టార్గెట్‌ను పూర్తి చేయాలని మెప్మా పీడీ సురేష్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జగనన్న హౌసింగ్ కాలనీ విషయమై మెప్మా సిబ్బంది, ఆర్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్లు మంజూరైన లబ్దిదారుల నుంచి రూ.35వేలు త్వరగా చెల్లించేలా చూడాలన్నారు. కమిషనరు నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గార్మెంట్స్‌లో ఉద్యోగాల భర్తీ కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించ నున్నామన్నారు. 18నుంచి32సంవత్సరాల వయసుల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మెప్మా అధికారి గంగులయ్య, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, గార్మెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

దూషించడం ద్వేషించడమేనా పాదయాత్ర: వైసీపీ

విశాలాంధ్ర-చెన్నూరు : ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల సమస్యలు వినకుండా నిద్రపోయే సమయంలో పాదయాత్ర చేపట్టడం ఏంటని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు అన్నారు. మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గాలలో ఇన్‌ఛార్జిలు ఇచ్చే పేపర్ స్లిప్‌లు చదవడమే తప్ప అక్కడ జరిగిన అభివృద్ధి గురించి నీకేమి తెలుసని వారు ప్రశ్నించారు. భూ బకాసురుడు, సైకో అనే మాటలు ఏంటని మా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఎంత మృదుస్వభావి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని కబ్జాలు ఎక్కడ చేశారో నిరూపించాల న్నారు. ఆరునెలల క్రితం కలెక్టర్ మీరు చెప్పేవి ఒరిజినల్ అని చూపించడం జరిగిందని మరలా ప్రజలను మభ్యపెట్టేందుకు ఆవు పులి కథలా చెప్పడం సబబు కాదన్నారు. ఎవరు భూకబ్జాదారులో ప్రజలకు తెలుసని నాలుగు పర్యాయాలు ఓడిన పుత్తా ఏంటో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను నియోజకవర్గ ఇన్‌ఛార్జి నా లాడ్జి అమ్మి అయినా హామీలు నెరవేరుస్తా దని చెప్పారని అందుకే ప్రజలు నమ్మక ఆయనను ఓడించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా టీడీపీ పెద్దలు నిజానిజాలు తెలుసుకొని పద్ధతిగా మాట్లాడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మీ, మండల రైతు సంఘం నాయకులు ఎర్రసాని మోహన్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ వారీష్, సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, సచివాలయ కన్వీనర్ ఆరవేటి శ్రీనివాసరాజు, భాస్కర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఓబులంపల్లె సుబ్బారెడ్డి, చెన్నూరు సర్పంచ్ కల్యాణ్, చంద్ర, మిట్టా కేశవరెడ్డి, పాల్గొన్నారు.

సకాలంలో జెవికె కిట్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు చేర్చాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహారాజు సూచించారు. సిద్ధవటంలో మంగళవారం జెవికె కిట్లను ఆయన పరిశీలించారు. అనంతరం జేవీకే కిట్లు ఎన్ని రకాలు మంజూరు అయ్యాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు కిట్లను సక్రమంగా జత చేర్చారో లేదా ఆరా తీశారు. సీఆర్పీలు సుజాత, మునీంద్రమ్మ డేటా ఎంట్రీ ఆపరేటర్ సురేష్,ఐఇఆర్టి విజయలక్ష్మి, ఎంఐఎస్ గౌతమి పార్ట్ టైం ఆర్టు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిమిషం నిబంధనతో విధులు నిర్వహించే అరుదైన గురువు దాదాపీర్

విశాలాంధ్ర-కడప : నిమిషం నిబంధనతో విధులు నిర్వహించే అరుదైన గురువు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ అని పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. మంగళవారం పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో దాదా పీర్‌ను సర్పంచ్ చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యనమల సుధాకర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఒక్క నిమిషం ఆలస్యంగా వెళ్లిన లేదా ఒక్క నిమిషం ముందుగా ఇంటికి వెళ్లిన ఆరోజు జీతం పాఠశాలకే చెల్లించే విధంగా నిబంధన విధించుకొని విధులు నిర్వహించే ఒకే ఒక్కడు దాదాపీర్ అని కొనియాడారు. గత నెల రోజులుగా వేసవి సెలవులు అయినప్పటికీ ప్రతిరోజు గ్రంథాలయానికి హాజరవుతూ విజయ వంతంగా నిర్వహించడంలో దాదాపీర్ కృషి ప్రశంసనీయమన్నారు. దాదా పీర్ లాంటి వ్యక్తి పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని యనమల సుధాకర్ అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం సర్పంచ్ యనమల సుధాకర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు రాజీవ్ బాషా కార్యదర్శి కైజర్ బాష, గ్రంథాలయ అధికారి ఆఫ్రిది విద్యార్థుల చేతుల మీదుగా దాదా పీర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మహమ్మద్ యాసీన్ ఖాసీం వల్లి, పాఠకులు ఖదీర్‌బాష, సుహానా, మోక్షిత తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన కడప నగరం

- నారా లోకేష్‌కు జననీరాజనం
- లోకేష్‌ను చూడడానికి భారీగా రోడ్లపైకి వచ్చిన మహిళలు, యువత, వృద్ధులు
- తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు
- అందరి సమస్యలు ఓపిగ్గా విన్న లోకేష్
- అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం 118వ రోజు కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ నుంచి ప్రారంభమైంది. నారా లోకేష్‌ను చూసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు. కడప మాసిమ సర్కిల్ లో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ సంక్షేమ పథకాలన్నింటినీ రద్దు చేశారు. బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రాహ్మణుల స్థితిగతులు రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ ను పునరుద్ధరించి, పథకాలు అమలు చేయాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే గతంలో బ్రాహ్మణులకు అందజేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. అనంతరం కడప రెండవ గాంధీ విగ్రహం వద్ద ముస్లిం సామాజికవర్గీయులు యువనేతను లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ పాలనలో మైనారిటీలు పూర్తిగా మోసపోయారు. గత ప్రభుత్వంలో మైనారిటీలకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారు. టీడీపీ హయాంలో రూ.27కోట్లతో హజ్ హౌస్ నిర్మిస్తే, దానిని నాలుగేళ్లుగా పాడుబెట్టారు. రఖీబ్ షా వలీ దర్గా ఆస్తులను బలవంతంగా కబ్జా చేశారు. దండు ఈద్గా వద్దనున్న చారిత్రాత్మక శ్మశాన స్థలాన్ని ఇతరులకు కట్టబెట్టారు. కడప నడిబొడ్డున 4 శతాబ్దాలుగా ఉన్న దర్గా వద్ద దౌర్జన్యంగా మరుగుదొడ్లు నిర్మించారు. వక్ఫ్ బోర్డు స్థలాలకు రక్షణ కరువైంది. ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలు నిలిపేశారు. మైనారిటీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్ పాలనలో మైనారిటీల మానప్రాణాలతో పాటు ఆస్తులకు రక్షణ లేకుండాపోయింది. గత నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్ల రూపాయల మైనారిటీల ఆస్తులను వైసిపినేతలు కబ్జా చేశారు. మైనారిటీలపై ఇదివరకెన్నడూ లేనివిధంగా అఘాయిత్యాలు జరుగుతున్నా కడపకు చెందిన మైనారిటీ మంత్రి నోరు మెదపడం లేదు. మైనారిటీల కోసం గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. అనంతరం కడప చెన్నూరు బస్టాండు వద్ద యూత్ సొసైటీ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కడప జిల్లా యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను ఆదుకోవాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా కడప జిల్లా యువతకు తీరని ద్రోహం చేశారని గతంలో మాదిరిగా పెద్దఎత్తున పేదవిద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. అనంతరం కడప గోకుల్ సర్కిల్ లో ఆర్యవైశ్య సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్యవైశ్యుల్లో చాలా మంది నిరుపేదలున్నారు. వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. అర్హత ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ వైసిపి అధికారంలోకి వచ్చాక అమలుచేస్తున్న జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, చిరువ్యాపారులకు సబ్సిడీరుణాలు అందజేస్తాం. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం కడప కృష్ణదేవరాయ సర్కిల్ లో నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో గ్రూపు, పోలీస్, టీచర్ ఉద్యోగాలు పెద్దఎత్తున భర్తీ చేశారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇవేమీ కనిపించడం లేదని జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 25లక్షల మంది యువతను మోసం చేశారన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ అబద్దాలు, మోసం, వంచనకు ప్రతిరూపం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించి 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మీకోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు మీవంతు సహకారం అందించాలన్నారు. కడప నగరం శంకరాపురం వాసులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా డివిజన్ లో యూజీడీ పనులు 16ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేదు. జగన్ అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థలన్నీ నిర్వీర్యంగా మారాయి. అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి, అనవసరమైన పన్నులు తొలగిస్తామన్నారు. కడప అప్సర సర్కిల్ లో భవననిర్మాణ కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేత లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వెంటనే ఇసుక విధానాన్ని సరళీకరించి ఇసుకను అందుబాటులోకి తెస్తాం. అన్నాక్యాంటీన్లను ఏర్పాటుచేసి కార్మికులు, పేదల ఆకలి తీరుస్తామన్నారు. కడప ఎన్టీఆర్ సర్కిల్ సర్కిల్ లో కొండయ్యపల్లికి చెందిన ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 6వ డివిజన్ లో కేసీ కెనాల్ పై అక్రమ కట్టడాలను అరికట్టి రోడ్డును విస్తరించాలి. డ్రైనేజీ సమస్య అత్యధికంగా ఉంది, పరిష్కరించాలి. మీకు అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి. ఓల్డేజ్ హెూమ్ నిర్మించాలని కోరగా లోకేష్ స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక వైసిపి నాయకులు అడ్డగోలు కబ్జా పర్వానికి తెరలేపారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కడప నగరంలో బుగ్గ వంకను ఆక్రమించి థియేటర్ నిర్మించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కడప నగరంలో డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. లక్షలాదిమంది పేదల ఆకలితీర్చిన అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, అమీర్‌బాబు, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, వికాస్ హరి, అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, మన్మోహన్‌రెడ్డి, డాక్టర్ కృష్ణకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, బీటెక్ రవి, అమరనాథరెడ్డి, గాజుల ఖాదర్‌బాష, పి.పార్థసారధి రెడ్డి, దీపక్‌రెడ్డి, శివనాథరెడ్డి, నితీష్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, పీరయ్య, జింకా శ్రీనివాసులు, సునీత, జనార్ధన్‌రెడ్డి, గురప్ప, ఉమాదేవి, పాలెంపల్లె సుబ్బారెడ్డి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంత పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు

108 వ జయంతి సభలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన చంద్ర రాజేశ్వరరావు 108వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం, సామాజిక ప్రగతికోసం నిరంతరం జరుగుతున్న విప్లవ పోరాటాల అంతరాత్మగా చంద్ర రాజేశ్వరరావు వ్యక్తిత్వం గుర్తింపబడింది. ఆరు దశాబ్దాలకు పైగా పీడిత తాడిత ప్రజల సేవలో ఆయన రాజకీయ జీవితం అజేయమైనదిగా నిరూపితమైనది. ప్రజాసంఘాలను నిర్మించి, అన్నిరకాల దోపిడి రూపాలపై ప్రజా శ్రేణులు మిలిటెంట్ పోరాటాలు చేసే దిశకు నడిపించడం ద్వారా బలమైన తిరుగులేని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కోసం గట్టి పునాదులు వేసిన వైతాళికుల్లో ప్రముఖులు చంద్ర రాజేశ్వరరావు.పాఠశాల విద్యార్థిగా ఉన్న రోజుల నుండే రాజేశ్వరరావు రాజకీయ పరిణామాలను అధ్యయనం చేయడం ప్రారంభించారు. దశకంలో స్వాతంత్ర్యోద్యమంతో ఆకర్షితులైనారు. 1930 బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విజ్ఞానశాస్త్రంలో 'పట్టా' కోసం ఆయన తండ్రిగారు. రాజేశ్వరరావును బెనారస్ పంపిన రోజుల్లో ఆయన అక్కడి 'మార్క్సిస్టు స్టడీ సర్కిల్' పట్ల ఆసక్తిని పెంచుకుని, క్రమంగా 'కమ్యూనిస్టు పార్టీ' సభ్యులైనారు. ఆ తరువాత వైద్య శాస్త్ర అధ్యయనం కోసం తండ్రిగారు. ఎంతో ఆశతో ఆయన్ని విశాఖపట్టణం పంపారు. అక్కడ కూడా కార్మికోద్యమం ఉత్సాహవంతుడైన యువ రాజేశ్వరరావును అమితంగా ఆకర్షించింది.స్వంత జిల్లా అయిన కృష్ణాలో అతి కరులైన ఫ్యూడల్ దొరలకు, జమీందార్లకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించే విశ్వాసాన్నీ, చైతన్యాన్నీ రైతాంగంలోనూ, గ్రామీణ పేద ప్రజానీకంలోనూ రాజేశ్వరరావు మేల్కొలిపారు.దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం జరపడం ద్వారా 2500 ఎకరాల జమీందారు మిగులు భూములను భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు పంచడం జరిగింది. 40వ దశకంలో అప్పటి నిజామాంధ్ర ప్రాంతమైన హైదరాబాద్ సంస్థానంలో రాజరికానికీ, వెట్టిచాకిరికీ, భూస్వామ్య విధానానికీ వ్యతిరేకంగ రైతులను, వ్యవసాయ కార్మికులను సాయుధ పోరాటానికి సంసిద్ధం చేయడానికి రాజేశ్వరరావు చేసిన కృషి ఆయనకు రైతాంగ సమస్యపై ఉన్న సమగ్రమైన అవగాహనకు మైలురాయిగా పేర్కొనవచ్చు. ఆనాటి తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం తరువాత కాలంలో మౌలికమైన భూ సంస్కరణలను, మిగులు భూముల పంపకాన్ని జాతీయస్థాయి సమస్యగా ముందుకు తెచ్చిన విషయం జగద్విదితం. ఈ క్రమంలో వెలువడిన భూసంస్కరణల చట్టాలు, శాసనాలు భారత గ్రామీణ వ్యవస్థ స్వరూపాన్ని మార్చడం వెనుక చంద్ర రాజేశ్వరరావు ప్రగతిశీల, అభ్యుదయకరమైన ముందు చూపుతో కూడిన మార్గనిర్దేశం ఎంతో ఉంది. క్రియాశీల కార్యాచరణ ప్రాతిపదికగా కలిగిన వ్యక్తి ఆయన. కార్యక్రమాలను రూపొందించడంలో యాంత్రిక పద్ధతులకు భిన్నంగా మారుతున్న ప్రజల ఆకాంక్షలకు, మనోభావాలకు ప్రాధాన్యతనిచ్చే కార్యశీలి రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహిస్తూ దేశ భౌతిక పరిస్థితులకూ, ప్రజల పోరాట సంసిద్ధతకూ అనువైన పోరాటరూపాలను రూపకల్పన చేస్తూ విప్లవ చైతన్యాన్ని పెంపొందించడంలో అపారమైన కృషి చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతతో పాటు, దీని ప్రాతిపదికపై లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తుల ఐక్యతను సాధించడం నిరంతరం ఆయన కాంక్ష ఉండేది.దాదాపు పాతిక సంవత్సరాలపాటు (1964-89) భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు నిర్వహించి, ఆరోగ్య కారణాలతో బాధ్యతలను స్వచ్ఛందంగా విరమించుకునే వరకు పార్టీ సభ్యుల, ప్రజల ఆదరాభిమానాలను పొందడం ద్వారా రాజేశ్వరరావు తమ విశిష్టమైన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకున్నారు. చివరిశ్వాస వదిలేవరకు కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత కోసం విరామమెరుగక శ్రమించారు. ఒక ఉత్తమ కమ్యూనిస్టుగా ప్రజాసేవ, పార్టీ నిర్మాణాన్ని తమ ప్రాధాన్యతా కర్తవ్యాలుగా నిర్వర్తించారు. నిజాయితీ ఆయన ప్రత్యేక లక్షణాలు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రహ్మణ్యం, ఎం.వి సుబ్బారెడ్డి, జి వేణుగోపాల్, కేసి బాదుల్లా, కొమ్మది ఈశ్వరయ్య, సావంత్ సుధాకర్, బందెల ఓబయ్య, వలరాజు, మైనుద్దీన్, బ్రహ్మం శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పకీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

అమృత్ పథకంపై చర్చకు సిద్ధం: వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమృత్ పథకంపై చర్చకు సిద్ధమా అని తెలుగుదేశం పార్టీ నాయకులకు వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి సవాల్ విసిరారు. మంగళ వారం వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయ స్వామి గుడిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో భాగంగా శివాలయం సర్కిల్‌లో బహిరంగసభలో ప్రొద్దుటూరులో రూ.3లక్షల రూపాయల రోడ్డు కూడ వేయని ఎమ్మెల్యే అంటూ ఎమ్మెల్యేపై విమర్శలు చేయడమే కాకుండా, అభివృద్ధిపై మాట్లాడారని అమృత్ పథకం జీఓను బయట పెట్టాలని మాట్లాడటం వింతగా ఉందన్నారు. 2014, 2016లో అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అమృత్ పథకానికి అప్పు తెచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని, ఆ అప్పు తీర్చే బాధ్యత మున్సిపాల్టీది అమృత్ పథకానికి తెచ్చిన అప్పుకు గాను రూ.80లక్షలు అసలు, మరియు వడ్డీని మున్సిపాల్టీ ద్వారా బ్యాంకుకు కడుతున్నామని తెలిపారు. అమృత్ పథకానికి రూ.140కోట్లు ఖర్చు అయితే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రూ.8కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రొద్దుటూరు మున్సిపాల్టీకి ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. ప్రజల ద్వారా పన్నుల రూపంలో వచ్చే డబ్బు ప్రతి నెల రూ.80లక్షల చొప్పున ఇప్పటికి 4 నెలల అప్పు వడ్డీ, అసలు బ్యాంక్‌కు చెల్లించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు గ్రాంటు ద్వారా నిధులు మంజూరు చేయాలని, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం తెలుగు దేశం ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎమ్మెల్యే సూచనల మేరకు రూ.530కోట్లు గ్రాంటు ద్వారా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. రూ.160కోట్లతో కాలువలు ఆధునీకరణ, రూ.120 కోట్లతో పైప్‌లైన్ల మార్పు, రూ.53కోట్లతో మార్కెట్ ఆధు నీకరణ, రూ.52కోట్లతో రామేశ్వరం-ఆర్టీపీపీ హైలెవెల్ బ్రిడ్జి, రూ.60కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల భవనం, రూ.5కోట్లతో బస్టాండు ఆధునీకరణ, రూ.25కోట్లతో ఆర్ట్స్ కాలేజీ భవనాలు ఏర్పాటుకు గ్రాంటు ద్వారా ఉంచితంగా డబ్బులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. రూ.1600కోట్లతో ప్రొద్దుటూరు మున్సి పాల్టీలో అభివృద్ధి పనులు చేశామన్నారు. 14సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిపై, 4సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని తెలుగుదేశం నాయకులకు బంగారురెడ్డి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరుబావులను కట్టిపెట్టు - సూక్ష్మ సేద్యానికి జైకొట్టు

ఆధునిక వ్యవసాయ పద్దతుల్లో అన్నదాతల హుషారు

విశాలాంధ్ర-వేముల: బోరుబావులను కట్టిపెట్టు సూక్ష్మ సేద్యానికి జైకొట్టు అంటున్నారు అన్నదాతలు, ఆధునిక వ్యవసాయ పద్దతులు పాటించేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. సుమారు ఐదు శబ్దాల క్రితం బావుల నుంచి రైతులు వ్యవసాయం సాగించారన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకు తరచు కరువులు కాటకాలు రావడంతో సాగునీటి సంక్షోభం ఎదురైంది. అనంతరం వ్యవసాయ సాగు కోసం గొట్టపుబోర్లపై ఆధారపడ్డారు. అప్పటికి అవే కరువులు రైతన్నలను వెంటాడటంతో సాగునీటి సమస్య తీవ్రతరమైంది. పులివెందుల ప్రాంతంలో సుమారు వెయ్యి ననుంచి రెండువేల అడుగుల వరకు లోతు చేసినా గంగ పైకి రావడం కష్టమైంది. ఆ తర్వాత కాలంలో ఏదో విధంగా వ్యవసాయం సాగించేందుకు కృత్తి చెరువుల (సంప్‌లు)ను అలవాటు చేసుకున్నారు. ఇలా ఏళ్ల తరబడి అష్టకష్టాలు ఎదుర్కొన్న అన్నదాతలకు కాలం కలిసొచ్చింది. కృష్ణాజలాలు చిత్రావతికి చేరడంతో రైతులకు ఊరట లభించింది. గత ఐదేళ్లుగా కృష్ణాజలాలు పుష్కలంగా ఉండటంతో వంకలు, వాగులు ప్రవహిస్తున్నాయి. దీంతో గొట్టపు బోర్లలో నీటిమట్టం పెరిగింది. సాగునీటి విషయంలో రైతులు గొట్టపుబోర్ల ద్వారా మళ్లీ మొదటి స్థానం చేరుకున్నారు. ఇప్పుడు తాజాగా ప్రభుత్వాలు కూడా బిందు తుంపర సేద్యాలను ప్రోత్సహించడంతో రైతులకు కాస్త ఉపశమనం కలుగుతోంది. ఇప్పుడు ఎక్కడా చూసినా బిందు తుంపర సేద్యాలే దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనా నేటి రైతులు బోరుబావులను కట్టి పెట్టి సూక్ష్మ సేద్యాలపై మక్కువ చూపడం సంతోషించాల్సిందే.

లోకేష్ పాదయాత్రలో జన నీరాజనం

అశేషంగా పాల్గొన్న మహిళలు, యువత- అలంకానపల్లి లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో అపూర్వ ఘన స్వాగతం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : కడప నగరాన్ని చుట్టేస్తున్న లోకేష్ టీడీపీ కేడర్లో కొత్త జోష్ నింపారు. కడపలో ఎక్కడికక్కడ భారీ ఏర్పాట్లు చేశారు. నారా లోకేష్‌కు కడపలో ఘన స్వాగతం లభించింది. యువ గళం పాదయాత్ర లో భాగంగా కడపకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు కడప ప్రజానీకం పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఘన స్వాగ తం పలికారు. నగరంలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద అలంకాన్ పల్లె లక్ష్మీ రెడ్డి కుటుంబ సభ్యులు మన్మోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి ఆధ్వర్యంలో క్రేన్‌తో గజమాల వేసి హారతి పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం అలంఖాన్‌పల్లెలో ఏర్పాటుచేసిన యువగళం పాదయాత్ర 1500 కిలోమీటర్ల శిలాఫలకాన్ని నారా లోకేష్ ఆవిష్కరిం చారు. పాదయాత్రగా వస్తున్న నారా లోకేష్‌ను చూసేందుకు ప్రజలు తండోపతం డాలుగా కదిలి వచ్చారు. సీనియర్ నేత జి.లక్ష్మీరెడ్డి, మనోహర్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం చేయడానికి వచ్చిన కడప నగర ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలి పారు. మాపై నమ్మకం ఉంచి యువగళం పాదయాత్రలో మా అలంఖాన్ పల్లెలో 1500 కిలోమీటర్ల రాయి ఏర్పాటు చేయడం మాకెంతో సంతో షం గా ఉందని వారు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ ఆదేశాలను క్రమం తప్పకుండా పాటిస్తూ పార్టీ కోసం పని చేస్తామని తెలిపారు. యువనేత నారా లోకేష్‌కు అఖండ స్వాగతాన్ని పలికారు. అక్కడి నుంచి బయల్దేరి బిల్టప్ సమీపంలోని పుత్తా ఎస్టేట్‌కు చేరుకొని అక్కడ బసచేశారు.

బత్యాల గెలుపు తధ్యం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు క్లస్టర్ ఇంచార్జి దశరథ నాయుడు ఆదేశాల మేరకు మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్ ఆధ్వర్యంలో రాజంపేట టిడిపి అభ్యర్థిగా బత్యాల చెంగల రాయుడు విజయం కోసం మొదలు పెట్టిన కార్యక్రమం "పోరు బాటలో తెలుగు యువత" ఇవాళ సిద్ధవటం మండలం బంగారు పేట ప్రాంతంలో పోరుబాటలో తెలుగుయువత కార్యక్రమం చేప్పట్టడం జరిగింది అని మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్ మరియు తెలుగు యువత శ్రేణులు పేర్కొన్నారు. పోరుబాటలో భాగంగా ఆయా ప్రాంతాల్లో అందు బాటులో ఉన్న యువతను కలిసి టిడిపి మేనిఫెస్టో వివరించి, వచ్చేది తెదేపా ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు ఈసారి టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చెయ్యాలని, రేపటి రోజు చంద్రన్న పాలనలో యువనేత లోకేష్ నాయకత్వంలో యువతకు మంచి రోజులు వస్తాయని తెలుగు యువత శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర, మాధవరం టిడిపి నేత పెగడా హరి,తెలుగు యువత మామిళ్ళ మురళి, ఐటిడిపి బషీర్, కొండా రెడ్డి, గూండ్ల శివశంకర్ మరియు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



మాస్టర్ పాయింట్ తనిఖీ

విశాలాంధ్ర- కడప: పులివెందుల పట్ట ణం లోని మాస్టర్ పాయింట్‌ను మంగళవారం వైసీపీ మున్సిపల్ ఇన్ చార్జి వైఎస్ మనోహ ర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనరు నరసింహా రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పట్టణంలో జరుగుతున్న 24గంటల నీటి సర ఫరాపై సమీ క్షించారు. పట్టణ పరిధిలో ఎక్కడా కూడా పైపులైను లీకేజీ ఉండకూడదని సిబ్బందికి వారు సూచించారు. అక్రమ కొళాయి కనెక్షన్ల స్థానంలో ఎన్ని రెగ్యులర్ చేయించారన్న అంశం గురించి వారు తెలుసుకున్నారు. అక్రమ కొళాయి కనెక్షన్లు రెగ్యులర్ చేయించుకునే ప్రక్రియకు ప్రతి ఒక్కరికీ సచివాలయం వారిగా టార్గెట్ విధించి అన్ని అక్ర కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయిచాలని వారు ఆదేశించారు. నీటి సరఫరా విషయంలో ఎటువంటి సమస్య తలెత్తినా తమ దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలా కాకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరిం చారు. నీటి సరఫరా సిబ్బంది సమయానికి మాస్టర్‌కు హాజరయ్యేలా ఇంజనీరిం గ్ విభాగం వారు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంటు ఇంజనీరు ఏక్‌నాథ్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రాల అవిష్కరణ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అగడూరు గ్రామంలో మంగళవారం "నీళ్ల విరేచనాల నివారణ పక్షోత్సవం కార్యక్రవ ము" పురస్కరించుకుని డాక్టర్ ముంతాజ్ ఆధ్వర్యంలో ఉధృత నీళ్ల వీరేచనాల గోడపత్రాలను ఆవిష్కరించారు. డాక్టరు ముంతాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలు 50 శాతం నీళ్ల విరేచనాలు, న్యుమోనియా వలన జరుగుతున్నాయన్నారు. తల్లులకు, గర్భవతులకు నీళ్ళవిరేచనాలనుండి కలుగు దుష్పరిణామాలు, వాటిని గుర్తించి వాటి నివారణోపాయాలను గురించి వివరించారు. ఓఆర్‌యస్ ద్రావణం, జింక్ ప్రాముఖ్యత, ఓఆర్‌యస్ ద్రావణం తయారీ విధానం గురించి తల్లులకు ఆరోగ్యవిస్తరణా ధికారి డి. సుబ్రమణ్యం ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సుధ, పిహెచ్‌యన్. బి.సుభద్రమ్మ గారు, ఆరోగ్య కార్యకర్త లక్ష్మిదేవి, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, 104 సిబ్బంది సతీష్, డీఈఓ పైలట్ సూరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్‌క్యాంపులో కథలపై అవగాహన

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక శాఖ గ్రంథా లయం లో సమ్మర్ క్యాంపులో భాగంగా మంగళవారం విద్యార్థినీ విద్యార్థుల కు కథలపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే కథలను చదివించారు. ఈ సందర్భంగా గ్రంథాల య రికార్డు అసిస్టెంట్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు కథలను విరివిగా చదవడం ద్వారా వారిలో సామాజిక చైతన్యం పెరుగు తుందని అభిప్రాయపడ్డారు. వేసవి సెలవుల లో విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా జ్ఞానవం తులు కావడం తమకు సంతోషాన్నిస్తోందని ఆమె పేర్కొన్నారు.

నాక్ శిక్షణా అభ్యర్థులకు ఉద్యోగవకాశాలు

విశాలాంధ్ర-కడప: పులివెందుల నాక్ భవనంలో శిక్షణ పొం దిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు శిక్షణాధికారి నాగార్జున, అసిస్టెంట్ డైరెక్టరు రాకష్ మాస్టర్ ట్రైనర్ శ్యామ్‌ప్రసాద్, కో ఆర్డినేటరు తరుణ్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్ అలాగే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్- స్కిల్ కాలేజ్ ఆధ్వర్యంలో గ్రీన్ కో సహకారంతో జరిగిన సోలార్ పివీ ఇంజనీర్ శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయ న్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ తీసుకున్న వారికి శ్రీ సిటీలోని సీటెక్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ నందు రూ.18500లు వేతనంతో ఉపాధి అవకాశాలను కల్పించామ న్నారు. అంతేకాకుండా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకు న్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశామన్నారు. న్యాక్లో శిక్షణ పొందుతున్న వారికి జీ-20 సదస్సు సన్నాహక కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జెన్భాగిదారిలో భాగంగా స్కిల్ మాస్టర్ తరగతులను వెబినార్ ద్వారా అందింమన్నారు.

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కడప రూరల్ : జగన్మో హన్ రెడ్డి ప్రభు త్వం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసే మూడు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కేసి. బాదుల్లా విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు మంత్రివర్గ ఉపసంఘానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక నిన్న జరిగిన సమావేశంలో 2014 ముందు ఐదేళ్ల సర్వీసుగలవారిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని చేసిన ప్రకటన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను మోసం, దగా చేయడమేనని విమర్శించారు. 2014 తర్వాతే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు చూస్తే కేవలం వందల సంఖ్యలో మాత్రమే రెగ్యులర్ అవుతారని అన్నారు. 7న జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం లో ఢిల్లీ, పంజాబ్, ఒరిస్సా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న సర్వీస్ నిబం ధనల ను మన రాష్ట్రంలో అమలు చేయకుండా లేనిపోని నిబం ధనలు ముడి పెట్టకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పినట్లుగా ప్రభుత్వ ఉద్యోగుల కు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని లేనిపక్షంలో అధికారాన్ని కోల్పోవడానికి సిద్ధపడాలని హెచ్చరించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజే షన్ కొరకు పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులకు టెండర్లు

రూ.34లక్షలతో పనులు- కాల్వపై వంతెనకు నేడు భూమిపూజ- పెన్నా మెయిన్ పైపులైన్‌కు రూ.33లక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో రూ.34లక్షల సచివాలయాల నిధులతో చేపట్టనున్న పనులకు టెండర్లను ఆహ్వానించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి దృష్టికి ప్రజలకు తీసుకువచ్చిన సమస్యలు, ఆయా వార్డుల కౌన్సిలర్ల అభ్యర్థన మేరకు ఆయా ప్రాంతాల్లో పనులను చేపట్ట నున్నారు. ఇందులో భాగంగా దొండపాడు రస్తాలోని అబ్రహార్ మసీదు సమీ పంలో రూ.7 లక్షలతో సిమెంటు రోడ్డు, వలసపల్లె రస్తా మెయిన్‌రోడ్డుకు అనుసంధా నంగా ర్యాంపుల నిర్మాణానికి రూ.4లక్షలు, శ్రీరాములపేటలో పైపులైన్ ఏర్పాటుకు రూ.3లక్షలు, నడిఊరు లో రోడ్డు ప్యాచింగ్ పనులు, డ్రైనేజీ కాలువ పనులకు రూ.7లక్షలు, 18వ కౌన్సిల్ వార్డులో పైపులైన్ ఏర్పాటుకు రూ.4లక్షలు, ఇదే వార్డు చర్చి సమీపంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.7.50లక్షలతో చేపట్టనున్న పనులకు టెండర్లను ఆహ్వానించారు. వీటిని పరిశీలించిన అనంతరం టెండర్లు ఖరారవుతాయి. తదనంతరం పురపాలిక కౌన్సిల్ సమావేశంలో వీటిని ఆమోదించిన పిదప పనులు ప్రారంభిస్తారు.

రూ.71లక్షల పనులకు టెండర్లు పూర్తి: పురపాలిక పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.71 లక్షలతో చేపట్టనున్న పలు అభి వృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో పాటు కౌన్సిల్ ఆమోదం కూడా లభించింది. ఈ నేపథ్యంలో సుందరయ్య నగర్ వాసులకు శాశ్వత రస్తా సౌకర్యం కల్పించడంలో భాగంగా మైలవరం దక్షిణ కాల్వపై వంతెన నిర్మాణం పనులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ వంతెనకు రూ.33లక్షలు వ్యయం చేయనున్నారు. కాలువపై వంతెనను 11.5మీటర్ల పొడవు 41.5మీటర్ల వెడల్పుతో వంతెన నిర్మాణం జరుగనుంది.

మెయిన్ పైపులైన్‌కు రూ.33లక్షలు: ప్రొద్దుటూరు సమీపంలోని పెన్నానది నుండి పురపాలికకు సరఫరా అవుతున్న తాగునీటి వ్యవస్థకు సంబందించి మెయిన్ పైపులైన్ ఏర్పా టుకు రూ.33లక్షలు వెచ్చించనున్నారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి అవడంతోపాటు కౌన్సిల్ ఆమోదం లభించింది. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఏర్పాటైన డివైడర్ల మధ్య మొక్కలు నాటేందుకు రూ.5లక్షలతో పనులు చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో పాటు కౌన్సిల్ ఆమోదం కూడా లభించింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభించేందుకు పురపాలిక యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

టీడీపీ హయాంలోనే బ్రాహ్మణులకు లబ్ది

విశాలాంధ్ర-వేంపల్లె: తెలుగదేశం పార్టీ హయాం లోనే రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మ ణులకు లబ్దిచేకూరిందని బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర విభజన అనంతరం అధికారం చేపట్టిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు దృష్టికి బ్రాహ్మణుల సమస్యలను తీసు కెళ్లామన్నారు. తక్షణమే స్పందించిన చంద్ర బాబు బ్రాహ్మణుల సంక్షేమ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. బ్రాహ్మణుల కోసం చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలు సఫలీకృతమయ్యాయన్నారు. తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పథకాలను విస్మరించిందన్నారు. నాలుగేళ్లుగా బ్రాహ్మణులు అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమం పట్ల సీఎం జగన్ ఏ మాత్రం స్పందించలేదన్నా రు. ఈ విషయమై తాము ఇటీవల కాలంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును కలిశామన్నారు. తమ సమస్య పట్ల లోకేష్ స్పందించార న్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణులకు టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అన్ని రకాల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్దరిస్తా మని హామీనిచ్చారన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం అదనంగా మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టమైన హామీనిచ్చారని ప్రసాద్‌రావు వెల్లడించారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వేముల: వేసవి శిబిరాల ను సద్వి నియోగం చేసుకోవా లని జిల్లా కార్యదర్శి అనురుద్దీన్ అన్నారు. వేముల గ్రంధాలయం లో నిర్వహి స్తున్న వేసవి శిబిరాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవి సెలవు ల్లో విద్యా ర్థులు మరింత చక్కటి జ్ఞానం సంపాదిం చుకునేం దుకు ప్రభుత్వం వేసవి శిబి రాల ను ఏర్పాటు చేసింద న్నారు. ఈ శిబిరా లు ఈ నెల 11వ తేదీ వరకు నిర్వహిస్తారన్నారు. వేము లలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ గంగాధర్ యాదవ్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నా రు. అలాగే పులివెందుల గ్రంధాలయం లో లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి ఆధ్వర్యం లో వేసవి శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, నీతికథలు చెప్పడం, కథలు చదివించడం, పద్యాలపై అవగాహన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల 11వ తేదీన గ్రంధాలయ వేసవి శిబిరాలు ముగియను న్నట్లు కృష్ణకిశోర్‌రెడ్డి వెల్లడించారు.

ప్రజారోగ్యశాఖ ఈఈ రీ వెరిఫికేషన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి అమెనిటీస్ వ్యవహారంలో పురపాలిక ప్రజారోగ్యశాఖ ఈఈ చెన్నకేశవరెడ్డి మంగళవారం ఇక్కడికి వచ్చారు. తొలుత ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జగన్నాథ్, ఏఈలు సందీప్, సురేష్ తదితరులతో చర్చించారు. ఇక్కడి అమెనిటీస్‌పై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా డిప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాలకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఇక్కడ అమెనిటీస్ లేకపోవడంతో ప్రభుత్వ కార్యకలాపాలకు తీవ్ర విఘాతం ఏర్పడిన నేపథ్యంలో ఈఈ ఇక్కడికి వచ్చి రీ వెరిఫికేషన్ చేశారు. నివేదికను ప్రజారోగ్య శాఖ ఎస్ఈకి అందజేయనున్నారు. అనంతరం డిప్యుటేషన్‌పై ఉన్న అమెనిటీస్ యధాస్థానాలకు రానున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గిరిరాజు కూడా పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా రెడీ: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప: ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్‌పార్టీ సిద్దంగా ఉందని ఆ పార్టీ పులివెం దుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో చేపట్టిన సుందరీకరణ పనులను ఆయన మంగళవారం ఆ పార్టీ పులివెందుల రూరల్, వేముల, పట్టణ అధ్యక్షులు తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర, శ్రీకాం త్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దఫా ఆంధ్రప్రదేశ్‌లోనూ కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పునరావృతమ య్యాయన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్‌పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నా యన్నా రు. ఆంధ్రప్రదేశ్‌లో విజయం కోసం ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టన్ నర్రెడ్డి తులసిరెడ్డిల ఆదేశాల మేరకు కర్నాటక కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ సలహాలు కూడా స్వీకరిస్తామన్నారు. పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయానికి సరికొత్త శోభ తీసుకొస్తా మన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఆపడం ఎవరితరంకాదన్నారు. వైసీపీ, జనసేన, బీజేపీ, టీడీపీలను తలదన్నే విధంగా కాంగ్రెస్‌పార్టీ మేనిపెస్టో ఉంటుందన్నారు. రూ.500 లకే వంట గ్యాస్ సిలెండరు, రూ.3లక్షల వరకు రైతు రుణమాఫీ వంటి అద్భుతమైన అరు పథకాలతో ముందుకు సాగుతామన్నారు. ఈ పథకాలకు దేశ ప్రజల నంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కావున రాబోవు ఎన్నికలల్లో విజయం సాధించేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నామని, గెలుపే పరమావదిగా ముందుకెళ్తామన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆకాంక్ష త్వరలో నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో అటు కేంద్రంలోనూ ఇటు ఏపీలోనూ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దు టూరు మున్సిపాల్టీలోని 4వ వార్డులో డ్రైనేజి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజులు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. మంగళవారం 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి టీబీ రోడ్డు వరకు ఇరుపక్కల కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన అనంతరం వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రూ.22లక్షల వ్యయంతో కాలువ నిర్మాణ పనులు చేపట్ట డం జరుగుతుందని అన్నారు. అభివృద్ధిని చూస్తు తెలుగుదేశం నాయకులు కల్లులేని కబోదిల్లా మాట్లాడుతున్నారని అన్నారు. కేవలం ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తప్ప టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డికి వేరే పనిలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది ప్రజలకు తెలుసునన్నారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలో ప్రొద్దుటూరు అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంత నిధులు తెచ్చారో ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాలో జాప్యం ఉండరాదు

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ సీఎండీ సంతోషరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సిఎండి కె.సంతోషరావు అధ్యక్షతన వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలోని కడప సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె సంతోష రావు మాట్లాడుతూ ఉద్యోగి సంతోషంగా ఉంటే మొట్టమొదట ఆనందించే వ్యక్తిని నేను అని తెలియజేస్తూ తప్పులు చేస్తే సహించేది ఉండదని ఘాటుగా హెచ్చరించారు. 2022-23 వ ఆర్థిక సంవత్సరమునకు గాను ఉమ్మడి వైయస్సార్ జిల్లాలో అత్యధికంగా 12551 వ్యవసాయ సర్వీసులు విడుదల చేసినందుకు అధికారులను అభినందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకి పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులకి మనము ఉచిత కరెంటు ఇస్తున్నామని అనుకుంటున్నారేమో మనము ఇవ్వడం లేదు రైతులకు వ్యవసాయమునకు సంబంధించిన విద్యుత్ కొరకు ప్రతి యూనిట్ కు అత్యధికంగా 7 రూపాయల 72 పైసలు ప్రభుత్వం చెల్లించి, ప్రభుత్వము రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తుందని తెలిపారు. జగనన్న కాలనీలో ఎవరికైనా విద్యుత్ సర్వీసు కావాలంటే యుద్ధ ప్రాతిపదికన వారికి మీటర్ బిగించాలని వారి నుండి విద్యుత్ సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో అత్యధికంగా విద్యుత్ బకాయిలు పేరకపోయి ఉన్నాయి వీటి వసూలు పై దృష్టి సారించాలని అధికారులకు తెలియజేశారు. పనులలో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ కె.శివప్రసాద్ రెడ్డి, ఒ.యస్.డి యన్. శ్రీనివాసులు, చీఫ్ జనరల్ మేనేజర్స్ గురవయ్య, విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ, ఉమ్మడి జిల్లాల అకౌంట్ ఆఫీసర్ మధు, ఉమ్మడి జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో యూత్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో మేము సైతం అంటూ యూత్ 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పఠాన్ ఖాజా పీర్ ఆధ్వర్యంలో లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఖాజా పీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువతకు మహిళలకు వృద్ధులకు వికలాంగులకు అన్ని కులాలు అన్ని మతాల వారికి సమాన పరిపాలన అందిస్తూ ఉండేదని అటువంటి ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్లో రావాలని యువత కోరుకుంటుం దని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే పరిశ్రమలు తీసుకొచ్చి రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించా లని కోరారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని తెలుగుదేశం ప్రభుత్వం రావాలని అప్పుడే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

వైసీపీ పాలనలోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే బీసీలు అభివృద్ధి సాధించారని మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక భావనారుషి దేవాలయ కళ్యాణమండపంలో బీసీలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో బీసీలకు సమస్యలన్ని ఆయా సమస్యలను నారా లోకేష్ దృష్టికి, తెలుగు దేశం నాయకుల దృష్టికి తీసుకొచ్చారని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో బీసీలకు జరిగిందేమి లేదన్నారు. ఒక్క బీసీ కౌన్సిలర్ ఉంటే ఆ కౌన్సిలర్‌ను సస్పెండ్ చేసిన ఘనత టీడీపీదే అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే ఆదేశాలతో బీసీలకు ప్రథమస్థానం గౌరం దక్కిందన్నారు. తాను మున్సిపల్ చైర్మెన్‌గా ఉన్నానని, రాష్ట్ర పదవులతో పాటు ఎంతోమందికి డైరెక్టర్లుగా పదవులను కల్పించిన ఘనత ఎమ్మెల్యే రాచమల్లుదే అన్నారు. ఈ సమావేశంలో బీసీ కులబాంధవ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రోడ్లపైనే మురికినీరు .. అవస్థల్లో ప్రజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిరెడ్డి పల్లె సచివాలయం-3లో ఉన్న నర్స న్నపల్లె గ్రామంలో రోడ్లపై మురికినీరు రావడంతో చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి రావాలన్న తీవ్ర ఇబ్బందులకు గురౌతూ ఇళ్లకే పరిమితమయ్యారు. పిల్లలు బయటికి రావాలన్న, అంగన్‌వాడి కేంద్రానికి వెల్లాలన్న పిల్లలు జారీ కింద పడటం చిన్న చిన్న గాయాలు కావడం, వృద్ధులు కూడ కిందపడి గాయాలపాలౌతు న్నారని అధికారుల దృష్టికి తీసుకువెల్లిన అధికారులు స్పందన లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు. నీటి బోరు వద్దనే నీళ్లన్ని రోడ్లపైకి రావడం, అటు ఎస్సికాలనీలో కూడ ఇదే పరిస్థితి నెల కొందని డ్రైనేజి కాలు వలు లేకపోవడంతోనే కొళాయి నీల్లు రోడ్ల పైకి వస్తున్నాంయని అన్నారు. అదేవిధంగా విద్యుత్ లైన్ సమ స్యలు కూడ ఉన్నాయని ఎప్పుడో దాదాపు 30సంవత్సరాల క్రితం ఈ విద్యుత్ లైన్లు వేయడం ఆ లైన్ కూడ శిధిలావస్థలో ఉన్నాయని వాటిని కూడ మరమ్మత్తు పనులు చేయించేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని గ్రామస్థులు తెలిపారు.

విద్యార్థులకు యోగా శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌరగ్రంధాల య శాఖ ఆదేశాల మేరకు రామేశ్వ రం బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు మంగళవారం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో 28మంది విద్యార్థులు హాజర య్యారు. ఈ శిక్షణ శిబిరానికి యోగా గురువు భూమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు యోగా నేర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఓంకార నాదం ఉచ్చరించడం వల్ల శరీరంలోని 72వేల నాడులు శక్తివంతంఅవు తాయని, రోజూ సూపర్‌బ్రైన్ యోగా చేయడం వల్ల శరీరంలోని అన్ని శక్తులు చైతన్యవంత మౌతాయని, ఏకాగ్రత సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతులౌ తారని తెలిపారు. ఉదయాన్నే తల్లి భూమాతకు, తల్లిదం డ్రులకు, గురువులకు ప్రతిరోజు నమస్కరించి వారి నుండి ఆశీర్వాదం పొందాలని, తర్వాత విద్యార్థులకు క్యారమ్స్, జిరాఫీ చెస్ ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, విశ్రాంత వైమానికదళ ఏఈ వెంకటకొండయ్య, గ్రంధాలయ యరికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్‌ఖాన్, శారద విద్యార్థులు పాల్గొన్నారు.

యర్రగుంట్లను ప్రథమస్థానంలో నిలపండి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పొదుపు సం ఘాల కు బ్యాంకుల ద్వా రా సకాలంలో రు ణాలు ఇప్పించ డంతో పాటు వారు క్రమం తప్పకుండా బ్యాంకులకు కంతు మొత్తాలను చెల్లించేలా ప్రోత్స హించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్‌నాయక్ ఉద్బోదించారు. మంగళవారం ఇక్కడ ఆయన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (యానిమేటర్స్) తో సమీక్ష సమావేశం నిర్వహించారు. యానిమేటర్లు పొదుపు సం ఘాల గ్రేడింగ్, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, జగనన్న తోడు, గృహ నిర్మా ణ రుణాల మంజూ రు, స్త్రీనిధి వంటి కార్యక్రమాలలో కీలకపాత్ర పోషించడం ద్వారా ఎర్రగుంట్ల మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానం లో నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పీడీ ఆయా అంశాలపై యానిమేటర్లకు దిశ నిర్దేశం చేయడంతో పాటు సుదీ ర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రఘునాథరెడ్డి, ఏపీ ఎం జగదీశ్వరితో పాటు నాగేంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



డయేరియా నివారణ గృహ వైద్యంతో సాధ్యం

విశాలాంధ్ర- పీలేరు : వ్యాధులు లేని సమాజం సాధ్యపడాలంటే సంపూర్ణ ఆరోగ్య సేవలు అవసరం అని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం పి.హెచ్.సి తలుపులో ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించిన ఆశా డే సమీక్ష సమావేశము నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి మరియు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ సంయుక్తంగా మాట్లాడుతూ సీజనల్ వారిగా విజృంభించే ఆరోగ్య సమస్యలను అందరం సమిష్టిగా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు., జూన్ నెల 5 వతేది నుండి 17 వ తేదీవరకు జరిగే అతిసార నియం త్రణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు గల ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. అనంతరం డయేరియా నివారణకు గోడపత్రికలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ఏ.యన్.యం.లు, సిహెచ్ఓ యం.యల్.హెచ్.పి.లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి జ్ఞాన సదస్సు

విశాలాంధ్ర- గుర్రంకొండ: గ్రంథాలయం వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం ఆటల పోటీలు, డ్రాయింగ్, డాన్స్, పేపర్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజు బహుమతుల అందజేస్తామని గ్రంథాలయ అధికారి రెడ్డి కుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.

బైక్ ను ఢీకొన్న కారు - వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు -చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపు రం మండలం గువ్వల చెరువు పార్కింగ్ స్థలం ఉందా మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును కారు ఢీకొనడంతో మోటార్ బైక్ నడుపుతున్న దర్బార్ బాషా(35) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ ల వివరాలు మేరకు దర్బార్ భాష టి సుండుపల్లి మండలం రాయవరం చెందిన దర్బార్ భాష ఇంటి వద్ద నుంచి మోటార్ బైక్ పై గువ్వలచెరువు వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలోకి గువ్వల చెరువు లారీ పార్కింగ్ వద్దకు వెళ్లగానే వెనుక వైపు నుంచి కడప వైపు రాయచోటి వైపు వెళుతున్న కారు మోటార్ బైక్ ను ఢీ కొంది. దర్బార్ భాష అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతిని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

విశాలాంధ్ర-పీలేరు : గ్రంథాలయాలవలన విజ్ఞానం పెరుగుతుందని సంగీత మాస్టార్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్బం గా గ్రంథాలయల వేసవి శిక్షణ తరగతుల భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయంలో మొత్తం 35 మంది విద్యార్థులు పాల్గొన్ని , పిల్లలుకు సంగీత మాస్టార్ లక్ష్మీదేవిచే సరిగమలు, కీర్తనలు నేర్పించడం జరిగింది. అలాగే చందన్‌చే మోటివేషన్ తరగతులు, యోగ,దిన పత్రికలు చదవడం,చెస్, పద్యాలు చెప్పడం, కథలు వినడం, క్యార మ్స్ చిత్ర లేఖనం క్వీజ్,హ్యాండ్ రైటింగ్,ఇంప్రూవ్ మెంట్ మరియు డాన్సు వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా గ్రంథాల యాధి కారి అమరనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు సభ్యత్వ రుసుము కేవలం రూ. 50 s ఇవ్వడం జరుతుందని ప్రతిఒక్కరు వినియోగించు కోవాలని కోరారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని తొగురుపేట, రామచంద్రా పురం గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంలో గల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాజంపేట మండలం రామచంద్రాపురం, తొగురు పేటలలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం లో నెలకొన్న సమస్యలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులకు కేటాయించిన ఇండ్ల స్థలాల లేఅవుట్ ను కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎంతమందికి ఎన్ని ఎకరాలలో ఎన్ని ప్లాట్లు కేటాయిచారని తసీల్దార్ ను ప్రశ్నించగా.. మొత్తం 10 ఎకరాల్లో దాదాపు 120మందికి ప్లాట్లు కేటాయించమని, ఇందులో రామచంద్రాపురం వారికి 40 తొగురుపేట వాళ్లకు 80 ప్లాట్లు ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. సదర స్థలంలో ఇండ్లను నిర్మించుకోవడంలో గల సమస్యలను, ఇబ్బందులపై గ్రామస్తులతో కలెక్టర్ ఆరా తీశారు. గ్రామస్తులు స్పందిస్తూ... ఇండ్ల కొరకు తమ కేటాయించిన స్థలం కొండ పైభాగంలో కొంత, క్రింది ప్రాంతంలో ఎటువాలుగా ఉందని దానిని లెవలింగ్ చేయాల్సి ఉందని, రహదారులు, నీటి వసతి ఏర్పాటు చేయాలని, అప్పటివరకు ఇండ్లు నిర్మాణం చేపట్టలేమని గ్రామస్తులు కలెక్టరుకు వివరించారు. ఇండ్ల స్థలాన్ని లెవెలింగ్ చేసి అభివృద్ధి చేయడానికి గల అవకాశాలపై పంచాయితీ రాజ్ అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. కొండ పైభాగంలో కేటాయించిన స్థలం లెవెలింగ్ బాగానే ఉందని, దానిని మరికొంత అభివృద్ధి చేసి దారి ఏర్పాటు చేయాలని చెప్పారు. అక్కడే లేఔట్ ను అనుకోని ఉన్న స్థలం ఎవరిది, ఎంత ఉందని కలెక్టర్ అడుగగా.. అది పట్టభూమి 2.50 ఎకరాలు తొగురుపేటకు చెందిన సుధాకర్ కుటుంబానికి చెందినదని అధికారులు గ్రామస్తులు కలెక్టర్కు వివరించారు. సదరు వ్యక్తి అంగీకరిస్తే ఆ భూమిని ప్రభుత్వం తరఫున కొను గోలు చేస్తామని, లేదా స్థలమే కావాలంటే మరొక ప్రదేశంలో అతనికి స్థలం కేటాయించడం జరుగుతుందని.. కొండ కింద ఏటువాలు ప్రాంతం లో ఇండ్లను కేటాయించిన వారందరికీ అక్కడ ప్లాట్లు కేటాయించుటకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నా రు. ఈ మేరకు సదరు వ్యక్తితో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. రామచంద్రా పురంలో కొందరు తమకు వేరే ప్రాంతంలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్కు విన్నవించారు. తొగురుపేట రామచంద్రపురంలకు త్రాగునీటి సౌకర్యం కావాలని ఇందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని, స్మశానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, నేటి వసతి కల్పించి స్మశానాన్ని అభివృద్ధి చేయాలని, ఆయా గ్రామంలో ఉన్న రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలని రైతులు, గ్రామస్థులు కోరారు. వివిధ అంశాలలో గ్రామస్తులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ సావధానంగా ఆలకించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తొగురుపేట, రామచంద్రపురం ప్రజలను కలెక్టర్ కోరారు.ఈ పర్యటనలో రాజంపేట ఇన్చార్జ్ ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, హౌసింగ్ పీడీ శివయ్య, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు కెజెఎస్ చంద్రారెడ్డి, ప్రసన్న కుమార్, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర- మదనపల్లి: ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీ యూసీ జిల్లా కార్య దర్శి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఇన్చార్జి యం.గంగాదర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా పలు పిహెచ్‌సీ, యుపిహెచ్‌సిలలో ఆశా కార్యకర్తలతో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ మాట్లాడారు. ఆశా కార్యకర్తల నుంచి వెట్టి చాకిరీ చేయించుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు ఐక్యంగా సంఘటితమై హక్కుల కోసం పోరాడాల ని పిలుపునిచ్చారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు అమ్మబడి ఇల్లు ఇంటి స్థలాలు వైయస్సార్ చేయూత విద్యాధీవెన వంటి పథకాలు అమలు చేయాలని కోరారు.జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీ చేయాలని, పాపులేషన్ ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అదనంగా ఆశాను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి,కల్పన, జి.కుమారి,కుమారి,కమల,విమలాంజన, కృష్ణవేణి, లక్ష్మి భవాని, రుక్మిణీ, పాల్గొన్నారు.

గురు ప్రసాద్‌కు మదర్‌థెరిసా మెమోరియల్ నేషనల్ అవార్డు

గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా ప్రదానం

విశాలాంధ్ర- మదనపల్లె: జ్ఞానాంబికా విద్యా సంస్థల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ మదర్ థెరిసా మెమోరియల్ నేషనల్ అవార్డు అందుకున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా గురు ప్రసాద్ ఈ అవార్డు అందుకున్నారు. విద్యా,సామాజిక సేవా కార్యక్రమాల్లో గురు ప్రసా ద్ చూపిన చొరవ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గురు ప్రసాద్ చేసిన కృషికి ఈ అవార్డు అందింది.దింతో గవర్నర్ గురు ప్రసాద్ అవార్డు అందించడంతో పాటు, అభినందించారు.

విద్యార్థులకు ఆంటీ సూసైడ్ పై అవగాహన

విశాలాంధ్ర- మదనపల్లి రురల్ : మిట్స్‌లో ఆంటీ సూసైడ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథి గా ప్రముఖ మోటివేషినల్ స్పీకర్స్ వి. సుధాకర్ రెడ్డి, రామమూర్తి లు పాల్గొన్నారు. వారు మాట్లాడు తూ ఆత్మహత్య మహా పాపం అని అన్నారు. ఓడిపోవడం తప్పు కాదు అని, అది విజయానికి ఓ మెట్టు మాత్రమే నని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించు కోవాలని అన్నారు. కానీ మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక, వ్యక్తిగత, మానసిక రోదనలతో తనువు చాలిస్తున్నారు. అయితే బతికి సాధించుకోవాలని, ఆత్మహత్యతో ఏ ప్రయోజనం లేకపోగా మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుందన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరోనా కష్టకాలంలో మృతి చెందిన ఆశాలకు రూ.10 లక్షల ఇవ్వాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కరోనా కష్టకాలంలో ప్రాణాల ను కూడ లెక్కచేయ కుండా పనిచేసి మృతి చెందిన ఆశా కార్యకర్తలకు 10 లక్షల రూపా యలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆ కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా దినోత్సవం సందర్భంగా పి.హెచ్.సి పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు ప్రతినెలా ఒకటో తారీఖున వేతనాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపచేయాల న్నారు. సెలవులు, మెటర్న టి సెలవులు అమలు చేయాలన్నారు. ఏఎన్ఎంగా ఉత్తీర్ణత పొంది ఆశాలుగా పనిచేస్తున్న వారికి ఏఎన్ఎం ఉద్యోగాలలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. ఆశా ఫేస్ రికగ్నేషన్ సచివాలయాలకు బదలాయింపు తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న అలవెన్స్ 6 వేల రూపాయలు వెంటనే చెల్లించాల ని డిమాండ్ చేశారు. డాక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దాసరి జయచంద్ర, ఆశా కార్యకర్తలు జె. కుమారి, ఎన్. చంగమ్మ, ఆర్ రాజమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ అని, మాట తప్పని నాయకు డిగా సంక్షేమ పథకా లు ప్రజలకు అందజేయడంలో దేశానికే జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలిగల్లు ,తూముకుంట గ్రామాల్లోని పల్లెల్లో గడప గడప కు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలోని గడప గడప కు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు శ్రీకాంత్ రెడ్డికి గజమాలలు వేసి దుస్సాలు వాలతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి, మండల జె.సి.ఎస్ కన్వీనర్ ఖాదర్ మోద్దీన్ (ఎస్.కె)ఆయా గ్రామాల వైసీపీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే దేవాలయాలు

విశాలాంధ్ర - రామాపురం : గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించే దేవాలయాలు లాంటివని నల్లకుం టపల్లి సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ ఆంజనేయులు అన్నారు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వచ్చేందుకు అలవాటు చేసుకోవాలని గ్రంథాలయా లు వల్ల విద్యార్థుల మేధాశక్తి పెంపొందడమే కాకుండా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని వారన్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన వారి సమయం వృధా కాకుండా ప్రతిరోజు గ్రంథాల యాలను వినియోగించుకోవాలని గ్రంథాలయాల్లో పుస్తకాలతో పాటు ప్రతిరోజు దినపత్రికలు మ్యాగజైన్లు అందుబాటులో ఉంటాయన్నారు. వేసవి శిక్షణ శిబిరాలు స్థానిక గ్రంథాలయంలో విజయవంతం అయ్యా యని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్య నారాయణ రెడ్డి స్థానిక పుస్తక నిక్షిప్త కేంద్రం అమలుకర్తలు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

విశాలాంధ్ర- పీలేరు: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు పీలేరు లేబర్ ఆఫీసర్ కె.ఆర్. అరవింద్ బాబు పేర్కొన్నారు. మంగళ వారం పీలేరు పట్టణంలోని పలు దుకాణాలలో ఆయన కమిటీ సభ్యు లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఏ దుకాణాలోనైనా బాల కార్మికులు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి కనిపిస్తే చట్టరీత్యా నేరమని ప్రభుత్వపరం గా వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేఆర్ అరవింద్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తీసుకుంటున్నట్లు తెలిపారు పిల్లలకు పిల్లలను కార్మికులుగా మార్చకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తరచూ తనిఖీలను నిర్వహిస్తూ బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈనెల 1 నుండి 30 తేదీ వరకు బాల కార్మికులను గుర్తించి వారిని పనిలో పెట్టుకున్న యజమానులపై కేసు నమోదు కూడా చేస్తామని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు లేబర్ ఆఫీసర్ మధుబాబు, మండల సిఆర్పి మురలీధర్, సి డి ఎస్ సూపర్వైజర్ ఉమా, మహిళా పోలీస్ రజిని పాల్గొన్నారు.

అతిసారా నియంత్రణ పక్షోత్సవాలు విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర- పీలేరు: ఈ నెల 5 వ తేదీ నుం డి త 17 తేదీ వరకు నిర్వ హించ తలపెట్టిన ఇంటెన్సిఫైడ్ డయేరి యా కంట్రోల్ ఫోర్ట్ నైట్ కార్యక్రమం విజ య వంతం చేయాలని అన్న మయ్య జిల్లా డి.పి.ఎమ్. ఓ. డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు కలికిరి మండలం మేడికుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం నిర్వహించిన ఆశా దినోత్సవం లో డాక్టర్ లోకవర్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తన పరిధిలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. డయేరియా వ్యాధి ప్రబలిన పిల్లలకు రెండు మూడు రోజులలోపు నయం అయినా కూడా జింక్ మాత్రలు 14 రోజులపాటు తప్పనిసరిగా వాడే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు టి.బి సూపర్ వైజర్ నాగిరెడ్డి టిబి గురించి పలువిషయాలు తెలియచేశారు.ఈ సమావేశానికి వైద్యులు డాక్టర్ చిన్న రెడ్డెప్ప, డాక్టర్ కావ్య ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎస్ఐ మృతికి పలువురు నివాళులు

విశాలాంధ్ర -రామాపురం : కర్నూలు జిల్లామద్దికేరలో ఏఎస్ఐగా పనిచేస్తున్న రామా పురం మండలం నీలకంరావు పేట చెందిన షేక్ షాజహాన్(59) అనారోగ్యంతో మంగళ వారం చికిత్స పొందుతూ తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాల్లో కెళ్తతే కర్నూలు జిల్లా మద్దికేర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసేవాడు అనారోగ్యంతో చికిత్స కోసం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఇతనే అంతిక్రియలు స్వగ్రాంలోనీ నీలకంఠరావు పేటలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు పోలీసుల లాంఛనాలతో అంత్యక్రియ లు జరిపినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ కార్యక్రమా నికి కర్నూలు జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షులు నాగరాజు. మద్దికర్ ఏఎస్ఐ ఫని రాజు. హెడ్ కానిస్టేబుల్ కుమార్. రామాపురం. రాయచోటి. పోలీసులు నీలకంపేట సర్పంచ్ అయుబ్ ఖాన్ఉప సర్పంచ్ మహబూబ్ బాషా. అన్వర్ భాష. సిరాజుద్దీన్ . నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువగళంతో తెలుగు తమ్ముళ్లలో జోష్

రాజంపేట నియోజకవర్గంలో అడుగుపెడుతున్న నారా లోకేష్- రేపటినుండి సిద్ధవటం లో రెండు రోజులు పర్యటన

లోకేష్ పర్యటనకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పసుపు శ్రేణులు- 2024 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్రను ప్రారంభించడంతో ఉమ్మడి జిల్లాలోని తెలుగు తమ్ముళ్లలో మరింత ఉత్సాహంతో జోష్ వచ్చింది. నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు యువ గళం పేరుతో జనవరి 27వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి పాదయాత్ర శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.అక్కడనుండి ప్రారంభమైన పాదయాత్ర రాయలసీమ ప్రాంతమైన కడపకు చేరుకొని కమలాపురం, పొద్దుటూరు, కడప జిల్లాలో జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం కేంద్రంలోని సిద్ధవటం మండలంలో రెండు రోజులపాటు జరగనుంది. ఇప్పటికే నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి రాజంపేట నియోజకవర్గ టిడిపి నేతలు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దారి పొడవునా బ్యానర్లు, కటౌట్లను ఏర్పాటు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

జనసంద్రంగా రాజంపేట నియోజకవర్గం: నారా లోకేష్ పాదయాత్ర కడప జిల్లా పర్యటన దిగ్విజయంగా పూర్తిచేసుకుని అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రమైన సిద్ధవటం మండలంలో గురువారం నుండి ప్రారంభం కావడంతో అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం రెట్టింపు అవుతోంది. దీంతో నియోజకవర్గ కేంద్రం నుండి భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు పాదయాత్రలో పాల్గొంటున్నారు.

తెలుగు తమ్ముళ్లల్లో పెరుగుతున్న జోష్: వైయస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనాలో తెలుగు తమ్ముళ్లల్లో స్తబ్దత, నిరాశ నెలకొంది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కడక్కడ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. ఏది ఏమైనా నారా లోకేష్ పాదయాత్రతో కడప, అన్నమయ్య జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఉరకలేసే ఉత్సాహం వస్తోందని చెప్పడంలో సందేహం లేదు. కడప జిల్లాలో గత 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. అప్పటినుండి జిల్లాలోని తెలుగు తమ్ముళ్లు మానసిక స్థైర్యాన్ని కోల్పోయారు.ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గ ఇన్చార్జులు గాని మండలాల ఇన్చార్జులు గాని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలబడలేక పోయారని ఆరోపణలు కూడా పార్టీ కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. కొంతమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీ ఒత్తిళ్ల కేసులు పెడుతుండడంతో ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో పార్టీకి దూరంగా ఉండిపోయారు.వైసిపి అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో దాన్ని ఆసరాగా తీసుకున్న తెలుగు తమ్ముళ్లు వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వచ్చేందుకు నాన్న పాట్లు పడుతున్నారు. ఓటర్లకు దగ్గర అయ్యేందుకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇదేం కర్మ రాష్ట్రానికి, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీకారం చుట్టారు.

లోకేష్ ఏర్పాట్లపై నిమగ్నమైన చమర్తి: కడప జిల్లా పర్యటన ముగించుకొని అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రమైన సిద్ధవటం మండలంలో నారా లోకేష్ పాదయాత్ర జరుగుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నియోజవర్గ టిడిపి నాయకుల, కార్యకర్తల సమన్వయంతో పాదయాత్రను విజయవంతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుంది.

అధికారమే లక్ష్యంగా: 2024 సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా నారా లోకేష్ ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు 400 రోజులు 4వేలు కిలోమీటర్లు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అధికార పార్టీ వైసిపి నాలుగేళ్ల పాలనలో ప్రజలు విసిగిత్తి పోయారని అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

స్నేహితుడే కాలయముడు..

- డబ్బు కోసం గొడవపడి రాళ్లతో కొట్టి హత్యచేశాడు..
- తంబళ్లపల్లి మండలంలో సంచలనం రేకెత్తించిన యువకుడి హత్య కేసులో వీడిన మిస్టరీ
- నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు
- మీడియా సమావేశంలో మదనపల్లి డిఎస్పి కేశప్ప వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: తంబళ్లపల్లి మండలం, కోసువారి పల్లి పంచాయతీ, ఎర్రంరెడ్డి గారి పల్లి లో సంచలనం రేకెత్తించిన యువకుడి దారుణ హత్య కేసు మిస్టరీ వీడింది. ఓ వ్యక్తి డబ్బు కోసం గొడవపడి, స్నేహానికే కళంకం తెచ్చి, మద్యం మత్తులో స్నేహితున్ని బండరాళ్లతో అతి దారుణంగా కొట్టి కడతేర్చిన కసాయిని ఎట్టికేలకు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పి కేశప్ప, రూరల్ సర్కిల్ సీఐ శివాంజనేయులు, ఎస్సై రామాంజ నేయులు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోసువారిపల్లి పంచాయతీ, ఎర్రోళ్లపల్లికి చెందిన రామి గాని సుదర్శన్ రెడ్డి కొడుకు రాని గాని ఎర్రం రెడ్డి(30), అదే పంచాయతీ గుమ్మడికాయల పల్లి కు చెందిన రెడ్డప్ప రెడ్డి కొడుకు దేవర పెద్దగారి మధుకర్ రెడ్డి 32 లు గత కొన్నేళ్లు గా స్నేహితులు ఈ క్రమంలో మే 3 వ తారీకు గురువారం రాత్రి ఎర్రోళ్లపల్లి శివార్లలోని వ్యవసాయ పొలానికి ఎర్రం రెడ్డి, మధుకర్ రెడ్డి, మరికొందరు కలిసి మద్యం తాగేందుకు వెళ్లాడన్నారు. అందరూ కలిసి పూటుగా మద్యం తాగారు. వీరితో పాటు వెళ్లిన మరికొందరు ఇంటికి వచ్చేయగా అక్కడే మధుకర్ రెడ్డి ఎర్రం రెడ్డిలు ఉండి పోయారు. డబ్బు విషయమై మధుకర్ రెడ్డి ఎర్రం రెడ్డితో గొడవపడగా, ఆగ్రహంతో ఊగిపోయిన మధుకర్ రెడ్డి ఎర్రం రెడ్డి గొంతు పట్టుకుని నులిమి ఆపై నిరాయుదున్ని చేసి బండరాళ్లతో తలపై మోదీ దారుణం కొట్టి చనిపోయాడని వదిలేసి పరారయ్యాడన్నారు. కొద్దిసేపటికే పొరుగున ఉన్న వ్యవసాయ పొలాల రైతులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించగా కొనఊపిరితో ఉన్న బాధితుడు ఎర్రం రెడ్డిని గుర్తించి 108కు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన క్షతగాత్రుని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం పరిస్థితి విషమించడంతో తిరుపతికి వెళ్లగా రుయాలో బాధితుడు ఎర్రంరెడ్డి కన్నుమూశాడు. ఎర్రం రెడ్డి హత్య ఉదంతం దావానలంలా వ్యాపించడంతో తంబళ్లపల్లిలో సంచలనం రేకెత్తించడమే కాకుండా తీవ్ర కలకలం రేపింది. మదనపల్లి డిఎస్పీ కేస్ అప్ప, రూరల్ సర్కిల్ సీఐ శివాంజనేయులు, ఎస్సై రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటన గల కారణాలపై ఆరా తీశారు. ఎర్రం రెడ్డికి మద్యం తాపించి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు నిర్ధారణకు వచ్చారు. ఎర్రం రెడ్డి హత్య ఘటనపై కేసు నమోదు చేసి, వేలిముద్రలు సేకరించారు. డాగ్ స్క్వాడ్ తో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. టెక్నికల్ ఆధారాలతో నిందితులను గుర్తించి నాలుగు బృందాలతో తమదైన శైలిలో వివిధ కోణాల్లో లోతుగా దర్యాప్తు చేపట్టామన్నారు. పక్క ఆధారాలతో మంగళవారం నిందితుడు మధుకర్ రెడ్డి బుదివేడు క్రాసులో ఉండగా సీఐ శివాంజనేయులు ఎస్ఐ, రామాంజనేయులు, రామ్మోహన్, సిబ్బంది నిందితుని వలపన్ని పట్టుకున్నట్లు చెప్పారు. స్టేషన్కు తీసుకెళ్లి విచారణ అనంతరం అరెస్టు చేశామని తెలిపారు. ఎర్రం రెడ్డిని హత్య చేసిన మధుకర్ పే . రౌడీ షీటు తెరిసి నేరాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసు కుంటామని డిఎస్పి కేశప్ప మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.

యువత చదువు.. క్రీడలపై సమ దృష్టి పెట్టాలి

- కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త జి.శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చదువుతో సమానంగా యువత క్రీడలపై కూడా దృష్టి సారించి బాగా రాణించాలని కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ లు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులకు కలెక్టర్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్తలు వివిధ క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్రీడల వల్ల దేహదారుఢ్యం మెరుగవడంతో పాటు.. భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతోగానో దోహద పడుతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడా మైదానాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. క్రీడలను ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వ సూచనలు, శ్యాప్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో మే ఒకటవ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి రూ 3.50 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. వేసవి క్రీడా శిబిరాలు ముగిసినందున ప్రభుత్వం కేటాయించిన నిధులతో ఈరోజు వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, యోగాకు సంబంధించిన క్రీడా పరికరాలను యువతకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడా పరికరాలను బాగా వినియోగించుకొని ఆయా క్రీడలలో రాణించాలని సూచించారు. యువతకు చదువు క్రమశిక్షణ ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని యువతకు ఉద్బోధించారు. హాకీ, బాస్కెట్బాల్, క్రికెట్ లాంటి క్రీడలలో బాగా శిక్షణ పొంది జిల్లా నుంచి వెళ్లిన వారిలో చాలామంది క్రీడలలో రాణిస్తున్నారని చెప్పారు. తెల్లవారుజామునే లేచి ఫిజికల్ వ్యాయా మలు, యోగా చేయాలని సూచించారు. ప్రస్తుతం క్రీడా పరికరాలు పొందిన పిల్లలందరూ వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. త్వరలో ఖేలో ఆంధ్ర ప్రోగ్రాం చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాదికి వేసవి సెలవుల క్యాంపుల్లో పాల్గొనే క్రీడా సంఘాలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ సంక్షేమ హాస్టల్లోని పిల్లలకు కూడా క్రీడా పరికరాలు పంపిణీ చేయగలిగేలా తగు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని స్టెప్ సీఈఓకు సూచించారు. అలాగే రాయచోటిలో నూతనంగా నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియంకు అవసరమైన మెటీరియల్ తెప్పించుకునేలా ప్రతిపాదనలు రూపొందించు కోవా లన్నారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, క్రికెట్ పరికరాలను, ఖోఖో, కబడ్డీ మోకాలి క్యాప్స్, యోగా మాట్స్ మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈఓ గ్రేస్ నిర్మల, క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ షఫీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె టమోటో మార్కెట్ కు వైసీపీ ప్రభుత్వం షాక్!

విశాలాంధ్ర-మదనపల్లి: వేలకోట్ల వ్యాపారం జరిగే మదనపల్లి టమోటా వ్యాపారుల ఆశలు అడియాశలు అయ్యాయి. మదనపల్లి కి కాకుం డా కర్నూల్ జిల్లా పాపిలి కి ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ను మళ్లించడం దురదృష్టకరం. ఈ సందర్భంగా జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ల చేత గానీ తనం వల్ల మదనపల్లె కు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి అందరూ కలిసి మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేయాలని జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నామని ఈ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేయలేకపోతే జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పవన్ కళ్యాణ్ గారితో మాట్లాడి మదనపల్లిలో టమోటా యూనిట్ ని ఏర్పాటు చేసి మదనపల్లిలో నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పిస్తామని గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, ఐటీ విభాగ నాయకులు జగదీష్, మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రెడ్డెమ్మ, సనా ఉల్లా, గౌతమ్,రెడ్డి శేఖర్, నవాజ్, రాజా రెడ్డి, అఖిల్, నవీన్, శ్రీకాంత్, ఉమా, యష్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుతాం.. అర్జీల పరిష్కారంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్నకు చెబుతాం కార్యక్రమం ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అవగాహనను పెంచుకోవాలని వివిధ శాఖల అధికారులకు జిల్లా శిక్షణ ఇన్చార్జి అధికారులు శ్రీనివాస్, సంపత్ లు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. రాయచోటి కలెక్టరేట్లోని స్పందన సమావేశ హాలులో " జగనన్నకు చెబుదాం అర్జీలను నాణ్యత గా పరిష్కరించడం పై ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అర్జీలను చూస్తున్న జిల్లా స్థాయి అధికారులు వారి కార్యాలయ సిబ్బంది, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పీఎంయు, జిల్లా ఆడిట్ టీం అధికా రులందరికీ ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి మనోహర్ రాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది ం పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్ - ఇన్నోవేషన్ రాంకుల్లో మెరిసిన కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేంద్ర ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ(న్యూ ఢిల్లీ) సోమవారం విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ఇన్నోవేషన్ - 2023 ముసాయిదాలో ఇంజనీరింగ్ విభాగంలో కెఎస్ఆర్ఎం కళాశాల 150-300 జాబితాలో ఎంపికైందని కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్లో ఉత్తమ ర్యాంకింగ్ కొరకై దేశంలోని వివిధ దిగ్గజ విద్యా సంస్థలు ఐఐటీలు, ఎన్ ఐ టీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలు, అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి 12 ప్రముఖ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు 150 -300 ర్యాంకింగ్ జాబితాలో చోటు సంపాదిచుకోగా అందులో కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఎంపిక కావడం సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా ఉత్తమ ర్యాంకింగ్ ఎంపిక చేయడానికి కళాశాలలో బోధన-అభ్యసనం సంస్థాగతీకరణ, ఇన్నోవేషన్ ఎంటర్ప్రెనర్ షిప్, ప్రీ ఇంకుబేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రోటో టైప్ ఆవిష్కరణల ఉత్పత్తి స్టార్ట్- అప్, ఇండస్ట్రీ అసోసియేషన్ లతో కలసి సేవలను బలోపేతం చేయడం ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడం ప్రామాణికాలను పరిగణనలోనికి తీసుకొని ఎంపిక చేశారని తెలియజేస్తూ భవిష్యత్తులో తమ కళాశాల మరింత ముందడుగు వేస్తూ ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్లో మంచి ర్యాంకింగ్ రావడానికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం పట్ల కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగ సిబ్బంది, అధ్యాపక సిబ్బంది గొప్ప విజయాన్ని సాధించినందుకు అభినందనలు తెలియజేస్తూ, అధ్యాపకులందరూ కొత్త ఆవిష్కరణలు, ఇంకుబేషన్లు, స్టార్టప్ పై దృష్టి సారించాలని మరియు పరిశోధనలో చురుగ్గా పాల్గొనాలని కళాశాల అభివృద్ధికై అధ్యాపక సిబ్బంది మరింత కృషి చేయాలని తెలియజేశారు.

మండే ఎండలు లెక్కచేయని రక్తదాతలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మండేట్టు ఎండ లు కూడా లెక్క చేయకుండా రక్తదానం చేస్తున్న రాయ చోటి వాస్తవ్యులు అని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నారు. నిన్న రాత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి కొత్తపల్లె కి చెందిన హర్షిణి అనే గర్భిణీకి ఏబీ పాజిటివ్ అత్యవసర సమ యంలో అవసరం కాగా ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ని సంప్రదిం చగా షోకత్ అనే డిగ్రీ చదువుతున్న యువకుడు ఏబీ పాజిటివ్ రక్తదానం చేయించినా హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కమిటీ సభ్యులు ఖ్యాతి వంశీ ఆసిఫ్ సమీర్ పాల్గొన్నారు.

మంగళగిరి టిడిపి కార్యాలయంలో గుట్ట బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గురుమూర్తి అధ్యక్షత జరుగుతున్న బీసీ సెల్ మీటింగ్ లో పాల్గొన్న మాజీ మంత్రి , బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర , కనకాచారి , బీసీ ఫెడరేషన్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర , పాల ఏకరి కోఆర్డినేటర్ జీవన్ కుమార్ నాయుడు, పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు , రాష్ట్ర సాధికారక కమిటీ కన్వీనర్ లు , బీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు , సాధికార సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు. కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూ బీసీలంతా ఏకతాటిపై వచ్చి రాబోయే రోజుల్లో మన టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని, ఏపి పార్లమెంటులో ఆ పార్లమెంట్ అధ్యక్షులు, సాధికార సమితి కమిటీ మెంబర్లు అందరు కలిసి సభలో సమావేశం నిర్వహించి జగన్ చేసే అరాచకాలను ఎండగట్టాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా తిరుమల వెంకన్న స్వామి ప్రసాదాలను కొల్లు రవీంద్రకి, పట్టాభిరామకి అందించారు.

నారా లోకేష్ పాదయాత్రలో సుగవాసి ప్రసాద్‌బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నారా లోకేష్ బాబు 118వ రోజు యువగళం పాదయాత్రలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. మంగళవారం కడప నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.